*కొత్త వంటకం చేయాలని ఉత్సాహపడే గృహిణులకూ కొత్తగా రచనలు చేయాలనుకుని ప్రోత్సాహం కోసం కాచుకున్న గృహంలేని గృహస్త రచయితలకూ, 'ఇక్కడ ప్లాట్లు అమ్మబడును.'*

ఆ రోజు మటన్ బిర్యానీ చేసినట్టుంది హోండిపార్ట్‌మెంట్, ముందురోజే 'మొగల్ వంటకాలు' అనే పుస్తకం ఎక్కడినుంచో పట్టుకొచ్చింది శ్రీమతి. ఏ వంటల పుస్తకం తెచ్చినా మరు రోజే ఏదో ఒక పేజీ వంటకం తయారుచెయ్యటం ఖాయం. 'ఏమండీ బాగుందా ? ఇంకా వడ్డించనా ?' ఆ రోజు ప్రేమను పదాల్లో వ్రాయలేం. ఆవిడ వంటకాల ఫార్ముులేషనిస్టు; నేనేమొ లాబొరేటరీ. తెల్ల ఎలుకని మొట్టమొదట ప్రయోగంచేసేది నా మీదే.

'మొగల్ వంటకాలు' పుస్తకంలోని ముప్పైఏడో పేజీలోని వంటకం ఆ రోజు బాగానే కుదిరింది. బిర్యానీ తిని హర్యానా దుప్పట్లో అలా నడుం వాల్చి డెయిలీని చేతిలోకి తీసుకున్నాను.

అస్సాంలో బందు - దేశమంతా బందు ఎప్పుడో. గుర్‌గాంలో రేప్ — తెలుగు సినిమా వాళ్ళు సమయానికి వెళ్తే ఒక నేచురల్ సీన్ దొరికేది. ఇటలీలో భూకంపం — కనీసం వెయ్యిమంది హరీ మని వుంటారు పాపం. ఆఫీసు వేళల్లో మళ్ళీ మార్పులు- రెడ్డి 'పోయె' మొదలాడ మన్నట్టుంది. ఆర్టీసీకి రోజుకు ఆరు లక్షల నష్టం — సూపర్ బజార్లా కొట్టుమూసేసి ప్రైవేటు కంట్రాక్టర్లకిస్తే పోలా.... కళ్ళు చూస్తూనే వున్నాయి. మైకం వచ్చేస్తుంది.... కునుకు పట్టేసింది.

తలుపులు దబదబమని చప్పుడు. మెలకువొచ్చింది.

"వస్తున్నా" అంటూ లేచి కిటికీలోంచి చూశాను.

బామ్మగారూ. ఒక ఎర్ర చీరా, చదువు మానేసిన మా పక్కింటమ్మాయి మా దేశీయ వ్యవహారాల మంత్రి ఇంటి వెనక జాంచెట్టు కింద అసెంబ్లీ పెట్టారు.

శ్రీమతీ, బామ్మగారూ చాలా అఫెన్సివ్‌గా ప్రతిపక్షాల్లాగా మాట్లాడుతున్నారు.

పక్కింటమ్మాయి, ఎర్ర చీరా పాపం పాలకపక్షంలా దిక్కుతోచని పక్షుల్లా డిఫెన్స్‌లో పోతున్నారు.

ఆడవారి మాటలకు అనర్థాలే వేరులెండి అన్నాట్ట వెనకటికో కవి. మనకెందుకు లెండి. వెళ్ళి తలుపుతీశాను. ఎదురుగా బ్రహ్మానందం.

"అరె నిద్రపోతున్నావా ? సారీరా" మీఠాపాన్ వాసన గుప్పుమంది.

"ఎలాగూ నిద్రచెడింది సారీయెందుకు లోపలికిరా."

"పగటినిద్ర పనికిరాదు అని చిన్నప్పుడు చదవలేదురా."

"ఏమోరా పరీక్షలప్పుడు ఆ పాఠం వదిలేసేనేమొ!"

"తక్కిన పాఠాలేవో యిప్పటిదాకా గుర్తున్నట్టు.... దువ్వు మాట్లాడితేనే జోగు....రా...."

"గుడ్డలు పాడుచేసేవు. బయటికెళ్ళిరా. తర్వాత తీరిగ్గా మాట్లాడుదువుగాని"

బయటికెళ్ళి ఉమ్మేసి వచ్చాడు బ్రహ్మానందం.

"గుడ్డలేసుకో పద."

"సెలవు రోజు— ఎక్కడికిరా బాబూ ? ఠుబ్బరంగా యింట్లో కూచొని మజా చేయవ్ ?"

"మీకు వారానికి ఐదు రోజులే పని నిన్న శనివారమంతా రెస్టేగదరా, ఇవ్వాళ కూడా ఎంజాయ్ చెయ్యటమే ? మాకు చూడు ఫ్యాక్టరీలో షిఫ్టులు. వారానికి ఆరు రోజులు ఛస్తున్నాం."

"మీ దిష్టి తాకుతుందిరా మాకు, మళ్ళీ ఆఫీసు వేళలు మారుస్తున్నారని వింటున్నాము. ఎవడికష్టం వాడిది. మీరు నైటు షిఫ్టులలో పడుకుంటారటగా."

"మీరు ఆఫీసులో పగలే కునుకు తీయొచ్చటగా."

"సరి, మనిద్దరం ఇలాగే గంటసేపు చర్చించుకుంటే మన యిద్దరి ఆఫీసుల బండారం బయట పడుతుంది. వ్యంగ్య రచయితెవరైనా వింటే ఒక సెటైర్ రాసి పారేస్తాడు. ఇంతకూ ఎక్కడికెళ్దాంరా."

"చిక్కడపల్లిలో ఒక సొసైటీఉందట- ప్లాట్లు అమ్ముతున్నారట. ఓసారి ప్లాను చూసి వివరాలు తెల్సుకొని వద్దాం. పద."

"ఎప్పుడూ ప్లాట్ల గొడవే ? ఏడాది నుంచి ఎన్ని సొసైటీల చుట్టు తిరిగాంరా ? నువ్వు ప్లాటు కొనవు. నీతో తిరగలేక నాకీ పాట్లు తప్పవు."

"నువ్వే చూస్తున్నావు గదరా. ధర తక్కువయితే సిటీకి యెక్కడో దూరంగా వుంటుంది. ఎక్కువయితే బియాండ్ అవర్ స్కోప్. ఒక సొసైటీ ప్రెసిడెంటు అప్పటికే రెండు సొసైటీలను ముంచాశాయె. ఒక ల్యాండ్ అర్బన్ సీలింగ్ క్లియరెన్సు వుండదు. ఒకచోటేమొ నైజాం ఏ జాగీర్దారుకో యినాముయిస్తే-దాని తాలూకు కాయితాలుండవు. ఆ భూమి రిజిస్ట్రేషన్ కావాలంటే దేవుడే దిగిరావాలి. ధైర్యే సాహసేలక్ష్మి అని మొన్న భజగోవిందం ఒక శాస్త్రీకి అయిదువేల రూపాయలిచ్చాడు. ఆ ప్లాటుమ కొన్నవాళ్ళమని యింకో యిద్దరు వచ్చారు. లక్ష్మి ఆ శాస్త్రీవెంట వెళ్ళింది. భజగోవిందంలోంచి






ధైర్యమూ వెళ్ళిపోయింది. మనిషి సహమైపోయ్యాడు...."


"సారీరా. కడుపులో కాస్త గడబిడగా వుంది. ఇప్పుడేవస్తా కూచో." లోపలి గదిలో పిల్లలు షోలాపూర్ బెడ్‌షీట్లో పడుకున్నారు. బాత్‌రూంలో అరడ్రమ్ము నీళ్ళు ఎప్పుడూవుంటాయి. డ్రమ్ము ఖాళీ! బైరిట్ బకెట్లో ఇన్ని నీళ్ళున్నాయి. కిటికీలోంచి నన్ను చూసిందేమొ శ్రీమతి యింట్లోకి వచ్చినట్టు గాజులచప్పుడు.

బాత్రూమ్‌లోంచి బయటికి వచ్చి తల దువ్వుతుంటుండగా.

"ఏవండీ పిలిచారా?" అడిగింది.

"అబ్బే! అంత ధైర్యం కూడానా. అందులోనూ అసెంబ్లీలో వుండగా."

"ఎప్పుడైనా వెళ్ళి ఒక్క అరగంట కూచుంటానో. లేదో అసెంబ్లీలు పార్లమెంటులంటూ........" బస్తీ దొరసాని




ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★ 100% పాలియస్టర్ చీరలు
★ ఫుల్‌వాయిల్, ఆఫ్ వాయిల్ చీరలు
★ షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★ డ్రస్ మెటీరియల్సు, 2x2 రూబియాలాన్సు
★ స్కూలు యూనిఫారంలు - వగైరాలకు
విజయ షో రూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
J.D. హాస్పటల్ రోడ్డు,
గవర్నరుపేట......విజయవాడ - 2.


నూతన యౌవ్వనం పొందండి. సంతానవంతులుకండి! చర్మ వ్యాధులనుండి విముక్తులుకండి. హస్తప్రయోగమువలనకలుగు నరముల బలహీనత, శీఘ్రస్ఖలనము, అంగము చిన్నదగుట, అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్తచర్మవ్యాధులకు అద్భుత చికిత్స. పోస్టు ద్వారా చికిత్స కలదు. ప్రతి ఆదివారము భీమవరంషణ్ముఖలాడ్జి నందు ఉ. 9 నుండి సా. 6-30 వరకు క్యాంపు కలదు
డా॥ డి. మార్కండేయులు
ఆయుర్వేద భిషక్,
సెక్స్ అండ్ స్కిన్ స్పెషలిస్టు,
పార్కురోడ్డు, గుడివాడ-521301.
ఫోన్స్. 522 & 540

కొవ్వులో నువ్వులతోపాటు మూతి కూడా ముడిచింది.

"నోనోనో టేకిట్ ఈజీ మేడమ్" గుడ్లు లేసుకున్నాను.

"టీ పెట్టమంటారా?" కప్పులచప్పుడు.

"వద్దండి. ఇప్పుడే భోంచేసి వచ్చాను. పైగా మసాలా పాన్ కూడా వేసుకున్నా నండి. మధ్యాహ్నం పూట టీ ఎందు కండి?" ఆ గదిలోంచి బ్రహ్మానందం గీతగోవిందం.

"ఏవిటోయ్ కడుపులో గడబిడ. బాత్రూమ్ కెళ్ళొచ్చా. బిర్యానీ మొదటి నుంచి చివరిదాకా ముప్పైఏడో పేజీలో ఉన్నట్టే చేశావా లేక వేరే పేజీలోని దినుసు లేవైనా పొరపాటున. అహ! అలా చూడకు మేడమ్. అయామ్ సారీ."

"వద్దని చెప్పరా" బ్రహ్మానందం ఆర్తనాదం.

"టీ వద్దులే. మేం వెళ్తున్నాం. తలు పేసుకో."

రెండు మూడు మలుపులు తిరిగి మెయిన్ రోడ్డుమీద పడ్డాం.

"నువ్వూ ఒక ప్లాటు తీసుకోరాదురా."

"ఈ దేశమే నాది అని మహాత్ము లంటారు. నేనంత గొప్పవాణ్ణి కాను కాబట్టి, పోనీ ఈ తెలుగు నేల నాది అంటాను. ఆఫ్టరాల్ ఒక ప్లాటు ఎందు కురా?"

"జోక్‌గా తీసుకోకు. సీరియస్‌గా చెబు తున్నాను. సిటీలో యెవరిని చూసినా సొంతయిల్లు కట్టుకోవాలనే కోరిక ప్రబ లంగా కనబడుతోంది. ఎన్నేళ్ళు న్నా అద్దెకొంప స్వంతం కాదుగదా. బంగారం ధరలా యిరుగ్గదుల అద్దెలుకూడా తెగ పెంచేస్తున్నారు."

"సొంత యిల్లంటే సోపుబిళ్ళ కొనుక్కు న్నట్టా ఏరా?"

"అప్పులు — అందంగా చెప్పాలంటే లోన్స్. లోన్స్ తీసుకోవటమే."

"అప్పుచేసి యిల్లు కట్టుకోవటం."

"అద్దె కొంపకంటె వెయ్యిరెట్లునయమే ప్రజా సంక్షేమం కొరకు దేశమే కోట్లు అప్పుచేస్తున్నది. మన కుటుంబ శ్రేయస్సు కోసం కొన్నివేలు చేస్తే తప్పేమిటి? అదిగో బోర్డు-అక్కడేననుకుంటాను."

పదినిమిషాల్లోనే వచ్చాము. మనుషుల క్కూడా వన్‌వే ట్రాఫిక్ ఉన్నట్లయితే గంటంపావు పట్టేది.

ఎదురుగా డోర్ ప్రక్కన అట్టముక్క మీద 'ఇక్కడ ప్లాట్లు అమ్మబడును' అని రాసివుంది లోపలికివెళ్ళాం.

"సార్ మీరు ప్లాట్లు అమ్ముతున్నారని

## స మ్మె 'కా రు లు'

మా వూరి సిటీబస్సులు
అలకనేర్చిన ఆడపడుచులు
కాసకి కూస్తకి
రోడ్డు కడ్డంగా బైఠాయించగల
'పెద్దకారు' సమ్మెకారులు

— జోరా శర్మ

తెలిసివచ్చాం" బ్రహ్మానందం ముఖంలో వెయ్యివాట్ల ఆనందం.

"చాలా సంతోషం కూచోండి" కళ్ళద్దా ల్లోంచి మీసంలేని ముఖం చిరునవ్వుతో "ఎలాంటివి కావాలి?"

"అంటే మీ దగ్గర చాలా రకాల ప్లాట్లున్నాయా? ఏం?"

"అవునండీ."

"ఏయే ప్రదేశాల్లో ఉన్నాయో చెప్పండి."


ఒక ప్రదేశం అనికాదు. ఒక జాతి, మతం, భాష అంటూ లేదండి. అన్ని రకాలు."

"అఫ్‌కోర్స్. మన హైదరాబాదు భిన్న సంస్కృతులు ఎదిగి పూచిన పాదు అన్నారు కదండి నారాయణరెడ్డికవిగారు," మధ్యలో నేను.

"దట్స్ కరెక్ట్. మేమూ ఇక్కడ ఓపెన్‌చేసింది ఇందువల్లనేనండి. బహుశః ప్రపంచంలోనే ఈ రకం బిజి నెస్ ఫస్ట్‌టైం అనుకుంటున్నాము. సారీ జెంటిల్‌మన్" ప్రక్కగదిలోకి వెళ్ళాడు.

"ఏవిటీ ఈ రకం బిజినెస్ ఫస్ట్ టైం అంటున్నారు." సందేహంలో బ్రహ్మానందం.

"బహుశః టోపీ కుచ్చులదో, చెమికీ లదో పెడ్తాడేమొ. ఈ వెధవ ఉపోద్ఘాత మంతా ఎందుకు? నీకెక్కడ కావాలో



అడగరాదురా. మలక్ పేటవైపా. లేక కూకట్ పల్లి ప్రాంతంలోనా ?"

"మలక్ పేట మీలాటి ఆఫీసుల్లో పని చేసే వారికి కావాలి. నాకు కూకట పల్లి వేపే కావాల్రా."

"ఎస్ జంటిల్ మన్. ఇప్పుడు చెప్పండి."

"మాకు కూకట్ పల్లి ప్రాంతంలో ఒక ప్లాటు కావాలి — దాదాపు మూడు వందల గజాలు." ముసుగు తీసిన వీరుడిలా బ్రహ్మానందం.

"ఐ మీన్ ప్లాట్ అంటే ఇల్లుకట్టుకోవటానికా. అయామ్ ఎక్స్ట్రీమ్లీ సారీ జెంటిల్ మన్."

'ఇదెక్కడి అయోమయంరా బాబూ. వీడు యింగ్లీషులో పుట్టి తెలుగు పిల్లను పెళ్ళాడినట్టున్నాడే ! ఇల్లు కట్టుకోవటానికా అంటాడు. లేకపోతే తైతక్కలాడటానికా ?' పైకి అన్లా, మనసు అనుకున్నది.

"మేం కథా రచయితలకొరకు, నవలా రచయిత్రుల కోసం కథల ప్లాట్లు అమ్ముతాం. సారీ" బాధగా కళ్ళుజోడు.

"చంపావు పో" గొణిగిన బ్రహ్మా

## పెన్సిలు-రబ్బరు

పెన్సిల్ భర్త
జీవిత కాగితంపై
దురలవాట్ల పొరపాట్లు దొర్లిస్తుంటే
తుడుచుకు దిద్దుకుపోతుంది
రబ్బరు భార్య.

—డి. మురళీకృష్ణ

నందం ముఖం మాడిపోయిన బల్బు అయింది.

"ఇదేదో చాలా ఇంటరెస్టింగ్ గా వుందే" అన్నా.

"వెళ్దాం పదరా. మీకు ట్రబుల్ యిచ్చినందుకు సారీ సర్" అంటూ లేచాడు బ్రహ్మానందం.

"నా పెటాల్, పక్కనందులో హౌసింగ్ ప్లాట్స్ అమ్మే సొసైటీ ఒకటి వుంది."

"ఎక్కడ ?"

"ఇలా నేరుగా వెళ్ళి ఎడం పక్కకు తిరగండి. కొద్దిదూరంపోతే డాక్టర్ పికూ·ఆర్ ఎస్టి మూర్తిగారి యిల్లు వస్తుంది ఆ యింటి పక్కనందులో నాలుగవదో, అయిదోదో యిల్లు."

"థ్యాంక్యూ సర్. పదరా" అన్నాడు బ్రహ్మానందం.

"ఒరేయ్ బ్రహ్మం నువ్వు ఆ వివరాలేవో తెలుసుకొని రారా. ఈ సార్ తో కాస్సేపు మాట్లాడతా. ఈ ప్లాట్ల సంగతేమిటో నేను కనుక్కొంటా."

బ్రహ్మానందం వెళ్ళిపోయాడు.

ఆ గదిలో ఐదారుగురు పుస్తకాలు చదువుతున్నారు. కొందరేమొ రాస్తున్నారు.

"ఇక్కడ లైబ్రరీ ఫెసిలిటీ కూడా వుందా ?"

"లైబ్రరీ కాదండి. వాళ్ళు చదివేవి ఎక్కువగా యింగ్లీషు నవలలు, కథలు, ఇంకా యితరభాషా రచనలు, పత్రికలు."

"మన తెలుగు నవలలు చదవరన్నమాట."

"పాతవైతే చదువుతారు. గత పదేళ్ళనుంచి వచ్చిన తెలుగు నవలలు చూడరు. ఎక్కువగా హెరాల్డ్ రాబిన్స్, నిక్ కార్టర్, బార్బరా క్రైరియిస్పాండ్, స్టీఫెన్ కింగ్,



డెనిస్ రాబిన్స్, ఫ్రెడరిక్ ఫోర్‌సిత్, ఇర్వింగ్‌వాలెస్, ఆర్థర్ హెయిలీ, హాడ్లీ ఛేజ్, అగతాక్రిస్టీ, అయాన్‌ర్యాండ్ ఇంకా ఎంతోమంది కొత్త పాత అముఖ, ప్రముఖ ఫారెన్ రచయిత(త్రు)ల రచనలు చదివి ట్లప్తీకరిస్తారు. ఒక నవలలో ఎన్నో సంఘటనలుండొచ్చు. వాటిని మళ్ళీ దేనికదే ఒక ప్లాటులా తయారు చేస్తారు. ఎలాగయితే రెండు మూడు ఎకరాల భూమిని తీసుకొని ఇరవై, పాతికా హౌసింగ్ ప్లాట్స్ చేస్తున్నారో అలా. వీటి నన్నిటినీ క్లాసి గొరైజ్ చేసి విడివిడిగా అరల్లో పెడతాము. ప్రతి ఒక్క అరకు ఇండెక్స్ వుంటుంది."

"మీరు సేకరిస్తున్న ప్లాట్లను ఎన్ని రకాలుగా విభజించారని?"

"చాలా, లైట్ కామెడీ, రొమాంటిక్, వ్యంగ్యం, డిటెక్టివ్‌టచ్, భారీ కథలు.."

"భారీ కథలంటే?"

"భారీ కథలంటే ఐమీన్, సినిమాల్లో ఫలానా నటి బరువైన పాత్ర వేసింది అంటారే. ఒక పట్టాన పాత్ర నవ్వదు. కథా గమనంలో చిన్న ఛెణుకు కూడా వుండదు. అన్నీకాని, కొన్నిపాత్రలుగాని ఏడుస్తుంటాయి, లేదా బరువైన డైలాగులు చెబుతుంటాయి. ఒక్కోసారి పాత్రలు మహమ్మారి వచ్చినట్టు ఇంటర్వెల్‌కు ముందు మూడు, తర్వాత రెండో మూడో ఛస్తాయి."

"చాలు చాలు అర్థమయింది తక్కిన రకాలు?"

"పల్లెకథలు, బిచ్చగాళ్ళపాట్లు, ఫిలాసఫీ, పాలిటిక్స్, కాస్త సెక్స్ కలిపిన ప్లాట్లు, ఇంకాకొన్ని సంసారపక్షంలోనే కథ సాగినా ఒక్కోసారి ముఖ్యపాత్ర మధ్యలో హత్య కావించబడటం, మంచి రసపట్టులో కోర్టుసీను నడిపించటం, చివరకు అన్ని పాత్రలూ గ్రూప్ ఫొటోకు నవ్వుతూ ఉసిళ్ళలా ఒకచోట చేరడం హత్యచేయబడిన పాత్రతో కలిపి."

"అదెలా సాధ్యం? ఇది మ్యాజిక్ కథల వెరైటీయా?"

"మ్యాజిక్‌లేదు, మ్యూజిక్ ప్రాధాన్యం అంతకన్నాకాదు. హత్య చెయ్యబడిన పాత్ర నిజంగా చావక ఏ ఢిల్లీలోని కుతుబ్ మీనార్ పైనో, కాశ్మీర్‌లోని డాల్ లేక్‌లోనో డ్యూయెట్లు పాడుతుంటాడు. ఇక్కడ చనిపోయిన వ్యక్తి శవానికి తలవుండదు. చివరగా క్లైమాక్స్"

"ఐసీ."

"ఇంకా భయానకం, జుగుప్స కల్గించేవి, స్పైన్ చిల్లింగ్, అడ్వెంచర్, జంగిల్ కథలు, దెయ్యాల కథలు."

"దెయ్యాల కథలే?"

"అదేంటి సార్. ఒక్క దెయ్యాల కథ కూడా చదవలేదా మీరు? అదొక అడవి. అందులో రహదారి బంగళా. ముగ్గురు మాట్లాడుకుంటుంటారు. దయ్యాలను గురించి ఒకరు అదేగా చెబుతూ వుంటాడు. చివర్లో మాయమైపోతాడు. మిగతా యిద్దరు స్పృహతప్పిపడిపోతారు. బంగళాకు దూరంగా సర్వి చెట్లలో ఒక యువతి కెవ్వున కేక వేస్తుంది."

'ఓ' అంటూ కెవ్వున కేక వేశారెవరో ఆ గదిలో. మేమిద్దరమూ పరుగెత్తాం. నవలలు చదువుతున్న యువకుల్లో ఒకరు కాలును జాడించాడు


"వాట్ హాపెన్డ్ మురళీ" అడిగాడు కళ్ళజోడు.

"ప్యాంటు లోపల ఏదో గీకుతున్నట్లయితే. అదిగో కాక్‌రోచ్."

"మై గుడ్‌నెస్' కళ్ళజోడు సవరించాడు.

హిచ్‌కాక్ సినిమా చూసినంత పనయింది నాకు.


రూపానికి రూపం-గుణానికి గుణం!





ఫిలిప్స్ వేలియంట్ 4 బ్యాండ్లు
• ఫుడ్ ఫాయిల్ ఫ్రేంటెడ్ గ్రిల్
• స్లైడ్ కంట్రోల్స్
• క్రోమ్ పుష్ బటను
• సులభంగా కరంటుకు మార్చుకోవచ్చు
రూ. 615

ఆడియోవిజన్, ప్రకాశం రోడ్, విజయవాడ-2. ఫోన్: 76369. Ganesh

తొలి నవలతోనే పాఠకలోకంలో అసాధారణ సంచలనం సృష్టించి అగ్రశ్రేణికి చేరుకున్న

లక్ష్మి విశిష్ట రచనలు

20.00




15.00

నవసాహితి బుక్ హౌస్
ఏలూరు రోడ్, విజయవాడ-520 002

"మీరు థియరిటికల్ గా చెప్పటమే కాకుండా ప్రాక్టికల్‌గా కూడా చూపిస్తున్నారు" అన్నాను.

"ఇటీజ్ జస్ట్ ఎ కో-యిన్సిడెన్స్—యింతకూ మీకు ఏరకం ప్లాట్లు కావాలి?"

"ప్లాటు ధర యెంతుంటుంది?"

"చూడండి రాశికన్న వాసి ముఖ్యం. ప్లాట్లనుబట్టి రేట్లు. పది నుంచి యాభై, నూరు దాకా వున్నాయి."

"రచయితలకు ఒక కథకు పత్రికల నుంచి యాభై రూపాయలే పారితోషికం ముడుతుందని వింటాంకదా. మీ ప్లాటునే యాభైకి కొంటే ఆయన కథ రాయటానికి కాయితాలు. పోస్టల్ ఖర్చులు. తిరుగు టపా స్టాంపులు. చివరకు మిగిలిందేవిటి రచయితకు?"

"రచయిత్రులు ఎక్కువ పెట్టి తీసుకుపోతుంటారు. అందుకే వాళ్ళకు ఎక్కువకు అమ్మతాం."

"ఎంత అన్యాయం? అబలలను ఒక వేపు ఆదుకోవాలి, ఉద్దరించాలి అని ప్రజలు ప్రభుత్వమూ తెల్లారగట్ల నాలుగ్గంటల కోడిపుంజులా కూస్తూవుంటే మీరు ఇలా చెయ్యటం?"

"రచయిత్రుల రచనలకు పబ్లిషర్సు, పత్రికలు ఎక్కువగా ముట్టచెబుతారండి. తర్వాత వాటిని చేర్పులు. మార్పులుచేసి ఒక్కోసారి స్వరూపాన్నే మార్చి సినిమాలు తీసే అవకాశాలుకూడా ఎక్కువే."

"ఏదేమైనా ఇది అక్రమమే."


"సారీ సర్. మీ శ్రీమతిగారు రచయిత్రా?"

"నో."

"లేక మీరే మీ శ్రీమతి పేర రచనలు చేస్తే...."

"నో! నో!!

"దెన్ ఐకెన్ ప్రొసీడ్. మీకో ముఖ్య విషయం చెబుతాను. కాస్త ఓపిగ్గా వినండి. ఆ తర్వాత న్యాయమో, అన్యా



యమో మీరే తేల్చి చెప్పండి. అయిదా రేళ్ళక్రితం చలికాలంలో విపరీతంగా చలి పెట్టిందండి. మీకూ జ్ఞాపకం వుండే వుంటుంది. కోల్డ్ వేవ్‌కుకొన్ని ప్రాంతాల్లో జనం చనిపోయారని పేపర్లలోకూడా వేశారు. ఆ వింటర్‌లో మా బావగారి క్లాత్ స్టోర్‌లోకి యెంతో మంది వచ్చి స్వెట్టర్స్ కొరకు అడిగారు. ఈయన చెప్పిన ధరలకు చాలామంది పెదవివిరచి అంతకన్నా యెక్కువ ధరకు అంటే నూరు, నూట యిరవై రూపాయలవి లేవా అని అడగటం, వెళ్ళిపోవటం జరిగింది. ఇంత చలిలోనూ ఒక్క స్వెట్టర్ అమ్ముడుపోవటంలేదని దిగాలు పడి మా బావగారు మంచ మెక్కారు. నేను వెళ్ళి యాభై అరవై రూపాయల లేబిల్స్ అన్నీ తీసేసి నూరు, నూట ఇరవై రూపాయల ధరలు వేసిన లేబిల్స్ అంటించాను. ఆ ఒక్కరోజు ముప్పై అయిదు స్వెట్టర్లు అమ్ముడుపోయాయి. మా బావగారి ఆరోగ్యం మెరుగైంది. వారం రోజుల్లో స్టాకు అంతా అమ్ముడు పోయింది. ఇప్పుడు చెప్పండి. నేను చేసింది న్యాయమేనంటారా?"

"తెలిసీ చెప్పకపోతే నా తల పగిలి పోదుగదా భేతాళా" అని ఒక జోక్ కొట్టి "అది బిజినెస్ టాక్‌టిక్స్. మనుషుల పల్స్ చూసి మీరు సరిగ్గా వాత పెట్టారు. కాని దానికీ, దీనికీ సంబంధం ఏమిటి?"

"ఇక్కడా అక్షరాలా అదే జరిగిందండి! రచయితలు వచ్చి ముప్పై రూపాయల ప్లాటును పది రూపాయలకు అడిగేవారు. రచయిత్రులు ముప్పైరూపాయల ప్లాట్లేనా? ఇంకా ఎక్కువ ధరవి మంచి ప్లాట్లులేవా? అని అడుగుతుండేవాళ్ళు. అంత గొప్ప ఇంగ్లీషు, జర్మను, ఫ్రెంచి, రష్యన్ రచయితల ప్లాట్లనే వీళ్ళు కించపరుస్తున్నారే అనుకొని రేట్లు పెంచాను. ఇప్పుడు బాగా అమ్ముడుపోతున్నాయి. కథలు, నవలలు రాసి వాళ్ళు సంపాదిస్తున్నారు. ఇటు మేమూ సంపాదిస్తున్నాం. రచనలు చదువుతున్న పాఠకజనం విజ్ఞానాన్ని సంపాదిస్తున్నారు. ఇంకా ఏం కావాలి చెప్పండి?"

"నువ్వు మొదట చెప్పినవి రెండు కరక్టే. మూడోదే నాకు కాస్త డౌటు. మీ ప్లాట్ల కొరకు సినిమా వాళ్ళు కూడా వస్తారా."

"ముఖ్యంగా గోస్ట్‌రైటర్స్ వస్తారు."

"ఈ పిశాచ రచయితలెవరు బాబూ."

మళ్ళీ పక్కగదిలో ఎవడైనా కెవ్వున కేక వేస్తాడేమోనని చూశాను. "తెలుగు సాహిత్యంలోకి వీళ్ళు వచ్చి ఎన్నాళ్ళయింది? అరసం, విరసంలా వీళ్ళ సంఘం పేరు పిరసమా? ఐ మీన్ పిశాచ రచయితల సంఘం."

"వీళ్ళు పిశాచాలు, దయ్యాలూకాదు మనలాటి మామూలు మనుషులే. సినిమాల్లో చూస్తూవుంటారుగా అప్పుడప్పుడు ఒకేవ్యక్తి కథ, మాటలు, పాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, నిర్వహణ, నిర్మాణత అలా అలా యెన్నిటికో కర్తలా వుంటాడు. వాస్తవానికి కథ, మాటలు లేదా పాటలు వేరే తెరచాటు రచయితలు రాస్తూ వుంటారు. వారే మీ పిరసం సభ్యులు. హిందీసినిమా రంగంలోఅయితే కొందరు రచయితలు ఫారెన్ కంట్రీస్ కెళ్ళి యెన్నో సినిమాలుచూసి వాట్లలోని ప్లాట్లనన్నీ క్రోడీకరించి యిండియనైజ్ చేసి సినిమా కథ తయారుచేస్తారు. మన తెలుగు సినిమారంగంలో అందరు కళాకారుల్లోకి రచయిత చాలా పేదవాడుగా వుంటాడు. ఈయనగారు దేశాలన్నీ తిరగలేడు. మా దగ్గరికొచ్చి కొన్ని ప్లాట్లు పట్టుకొనిపోతాడు — ఓపికతో ఇన్ని వివరాలు అడుగుతున్నారు. మీరు జర్నలిస్టా? ఇఫ్ యూ డోంట్ మైండ్ ప్లీజ్."

"జర్నలిస్టా? వదు బాబూ పూర్వ కాలం భూకామందులు పాలేర్ల భార్యలకు కడుపులుచేసి పాలేర్ల కడుపు మీద కొట్టే వాళ్ళు. 'అంకుర్'లో చూపిస్తారుగా! ఈ కాలం ధన స్వాములు జర్నలిస్టు భార్యను రేప్ చేయించి చంపేస్తున్నారు. ప్రజా, ప్రభుత్వము ఇద్దరూ నోరుమూసుకొని చూస్తున్నాయి. నన్నిలా రాష్ట్ర ప్రభుత్వ గుమాస్తాగా బతకనీయండి. మీ దగ్గర గొప్ప రెతోక జీవితం ప్లాట్లున్నాయా? అవంటే నాకిష్టం." అన్నా.

"మాదగ్గర మేకగడ్డం, గొప్ప రెతోక లాంటివి ఉండవండి. మీరనేది వాల్ట్ డిస్నీ బొమ్మలేకద, మిస్టర్ మురళీ. ప్లీజ్ యిలా రండి."

'చంపావుపో.' అనుకున్నా.

కాక్‌రోచ్ మురళీ చేతిలో నోటుబుక్, కాగితాలు, కలంతో వచ్చాడు.

"అవికావండి. ఎదుగూ బొదుగులేని విలువలేని ఇంక్రిమెంట్ల జీవితాలు. ఒక శంకరం మాస్టారుంటాడు. నైజాంనాటు నల్లకోటు, సోడాబుడ్డి కళ్ళజోడు, విరిగిన గొడుగు, చిరిగిన పంచా, పైరు చెప్పులు...." నేనేదో వర్ణించాను కాస్సేపు.

మురళీ నాకేసి చూడకుండానే చాలా సీరియస్‌గా ఏదో రాసుకుంటున్నాడు తెల్ల కాయితాలమీద. బహుశ. అంతవరకు చదివిన నవల ప్లాటేమొ.

"మీ దగ్గర ప్లాట్లు రాసేవాళ్ళు. అంటే ఈ మురళీ అండ్ ఎట్సెట్రా మీ ఉద్యోగులా?" అడిగాను.

"కాదు, వాళ్ళందరూ కాలేజీలో చదువుకుంటున్నవాళ్ళు. కొందరు చదువు పూర్తి చేసినవాళ్ళు. ఇటీజ్ ఎ పాస్టైమ్ అండ్ పార్ట్‌టైమ్ జాబ్. ఇదిగో మీరు కోరిన ప్లాటు." మురళీ చేతిలోంచి తీసి నాల్గు కాయితాలు నాముందుంచాడు కళ్ళజోడు.


చదివాను. అంతా నేను చెప్పినట్టే వుంది— కొద్ది మార్పులు చేర్పులతో.

"ఇలాటివాటికి చాలా తక్కువ ఛార్జీ చేస్తాము. ఇరవై రూపాయలే తీసుకోండి" అన్నాడు కళ్ళజోడు.

నవ్వాలో ఏడవాలో తెలియలేదు. "నేను చెప్పినదాన్నే కాస్త ఇలాబొరేట్ చేసి రాశారు. మళ్ళీ నన్నే ఛార్జీలడగటం భావ్యమా?"

బిక్కమొగంతో నేను.

"మాదగ్గరికొచ్చే వాళ్ళెవరయినా ఇలాగే చెబుతారు. ఉదాహరణకు ఒకపేద అమ్మాయి, శ్రీమంతుల అబ్బాయి. ఇద్దరూ ప్రేమించుకుంటారు, పెళ్ళిచేసుకుంటారు. కొన్నాళ్ళు వచ్చని కాపురంలో వెచ్చని కాంతిరేఖలు, తర్వాత అమ్మాయి కడుపురేఖ కాన్‌వెక్స్ అవుతుంది....అలా చెప్పింతర్వాత మేము కొన్ని సమ్మరీస్‌ను ఇస్తాం.ఆయనకది నచ్చితే ప్లాటుయిస్తాం. ఇప్పుడు మీరు చెప్పిన విధంగా టూకీగా వుండేది సమ్మరీ— అది ఫ్రీ ఆఫ్ ఛార్జి.



మీకు మురళి యిచ్చింది ప్లాటు. నేను మిమ్మల్ని డబ్బు లివ్వమని బలవంతం చెయ్యటంలేదు. మేమూ, మీరు దగుల్బా జీలంకాము. వీ ఆర్ జెంటిల్ మన్ ఏమం టారు ?"

"వీడి తెలివికాలిపోను-బ్రతక నేర్చిన వాడు" అనుకొని యిరవై రూపాయల ఎర్రకాయితమిచ్చి నాలుగు నల్లగా చేసిన కాయితాలను తీసుకొని 'థాంక్యూ'అంటూ బయటికి వచ్చాను.

"థాంక్యూ వెరీమచ్ సార్. యూ ఆర్ ఆల్వేస్ వెల్ కం."

"ఎందుకు నాయనా బయట సెలూన్లో అయితే రెండు రూపాయలకే అంట కత్తెర. నీ దగ్గరకొస్తే ప్లాటూ చెప్పి పదో పాతికో దక్షిణ యిచ్చుకోవాలి. ఉదయాన్నే లేచి ఎవరి ముఖం చూశానో, ఇదవె తిరుక్షవరం." గొర్రెతోక జీవితం కలత చెందింది.

బయటికొచ్చి చూశా. బ్రహ్మానందం పత్తాలేదు. హోటల్ సుధాలో టీ తాగి గూటికి చేరుకున్నాను. ప్లాటు యెక్కడో హోటల్లోనే మరిచిపొయ్యాను.

రాత్రి భోంచేసి ఆలుమగలం పక్క మీదికి చేరాం. జరిగిందంతా శ్రీమతికి చెప్పాను చివరి తిరుక్షవరం తప్ప

"మీరూ కొన్నిప్లాట్లు కొనుక్కొని రాలేకపోయారా ? కథలుగా రాసేసి పత్రికలకు పంపితే డబ్బులొచ్చేవి, పేరొచ్చేదిగా" తన చూపుడువేలుతో నా ముక్కు మీద రాస్తూ శ్రీమతి!

"కథలు రాయటం నా కచ్చిరాదే. లేకపోతేనా ? నేనీపాటికి అబ్బో ఎంత గొప్ప రచయిత నయిపోయేవాన్ని. ఆ ఫారెన్ ప్లాట్లు ఎవడిక్కావాలి. అసలు రాయాలనుకుంటే దేశీ ప్లాట్ల కథలే రాసేవాన్ని. ఏవిటలా ఆముదం తాగిన ముఖం పెట్టావు "

"అయ్యో. నా మతిమరుపుపాడుగాను. నేను మీకో విషయం చెప్పాలనుకున్నానండి మీరు క్షమిస్తానంటే" ఆగింది.

"ను. ఇంక చెప్పు."

"పాకశాస్త్ర పుస్తకం చదువుతూ బిర్యానీ వండుతున్నాను గదండీ. నూనెసీసాను చేతిలో పట్టుకున్నాను. ఇంతలో గాలికి పేజీలు వెనక్కి పోయినయి. మళ్ళి ముప్పైఏడో పేజీకి తిప్పేసరికి. 'అమ్మా నూనెసీసా' అంటూ మన బాబిగాడు సీసా అందించాడండి. నూనె పోశాను— అది చాల్లేదు. ఇంకాస్త డబ్బాలోది నూనె పోశాను. మధ్యాహ్నం బిర్యానీ తిన్న తర్వాత పిల్ల లిద్దరికీ విరేచనాలయి తోటకూర కాడల్లా ఐపొయ్యారండి. నా కూ అంతే. ఎందుకలా అయిందనిచూస్తే మంచినూనె సీసాలో సగంవరకు నూనె అలాగే వుందండి. మన బాబిగాడి తలకు రుద్దే ఆముదంసీసా ఖాళీగా వుందండి."

"అదాసంగతి నా కడుపులోనూ మొగల్ బిర్యానీ గుర్రపుడెక్కల చప్పుడుచేసింది మధ్యాహ్నం" నాకు నవ్వాగలేదు.

"మేడమ్ నువ్వు రోజూ ఒక పుస్తకం చదివి వంటలు చెయ్యి. వాటిల్లోంచి మంచిమంచి దేశీ ఊహలు పుట్టుకొస్తాయి. మనమూ డోర్ పక్కన ఒక బోర్డ్ కట్టేసేయెచ్చు."

"ఏమని ?"

"ఇక్కడ ప్లాట్లు అమ్మబడును." ●


సాహితీ ప్రియులందరికీ ఆహ్వానం


ఆంధ్రప్రదేశ్ అవతరణ శుభదినాన 1-11-81 వ తేదీన
ఆదివారంనాడు మద్రాసు పాండీబజార్ లో (పవర్ హౌస్ దగ్గర)

నవోదయ బుక్ హౌస్

ప్రారంభించాము. మీ అభిరుచికి, అవసరానికీ అనుగుణమైన అన్ని తెలుగు పుస్తకాలూ అందుబాటులో ఉంచాలని మా సంకల్పం. ఇదే ఆహ్వానంగా భావించి మా షాపు దర్శించండి.

పళ్ల డాక్టరు చెబుతున్నారు
పళ్లు, చిగుళ్ల సక్రమ సంరక్షణకోసం
పళ్లను బ్రష్ చేసుకోవడం ఎంత ముఖ్యమో,
చిగుళ్లను మాలిష్ చేసుకోవడం కూడా అంతే ముఖ్యం

ఫోర్‌హెన్స్ డబుల్ యాక్షన్ టూత్‌బ్రష్ వాడండి
మీ పళ్లను శుభ్రపరచడంతోపాటు చిగుళ్లను మాలిష్ కూడా చేయడానికి ప్రత్యేకంగా రూపొందించబడింది




ఫోర్‌హెన్స్
టూత్ బ్రష్
ఇంటిల్లిపాది కోసం
అడల్ట్ (మీడియం మరియు సాఫ్ట్), జూనియర్, బేబీ.

Regd. T.M: Geoffrey Manners & Co. Ltd. 256 F-122 TM